15-1-1993 శుక్రవారం 10 పేజీలు సంపుటి : 64 సంచిక :3 విడిప్రతి : రు. 2.00 లు

# జమీన్ రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకటరామానాయుడు

జెంట్స్, రెడీమేడ్ గార్మెంట్స్
లేటెస్ట్ సూటింగ్స్, షర్టింగులకు

విమల్ జంక్షన్

కాపువీధి – నెల్లూరు

# కొత్త ముఖ్యమంత్రిని చూడాల్సి వస్తుందా?

విజయభాస్కరరెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రిత్వం అచ్చివస్తున్నట్లు లేదు; అందులోనూ ఎన్టీఆర్ ప్రమాణ స్వీకారోత్సవంనాటి శకునం పల్కారు- 1982 లోవలె మూణ్ణాళ్ల భాగోతమని; చివరకు అదే నిజమయ్యేట్లుంది. అయితే అసమ్మతీయుల ద్వారానో, అధిష్ఠానవర్గం ద్వారానో ప్రమాదం రాక, ఎన్నికల కమీషనరు ఆయన పదవికి కొరివి పెట్టబోవడం విచిత్రం. ప్రధాన ఎన్నికల కమీషనర్ శ్రీశేషన్‌కు విజయభాస్కరరెడ్డిపై ఎప్పటిదో పాత కక్ష మనసులో వుందట; అది తీర్చుకునే అవకాశం ఇప్పుడు వచ్చింది; ఎక్కడ వత్తాలో అక్కడ వత్తేశారు; ముఖ్యమంత్రి ప్రాణం గిజగిజ లాడిపోతూంది.

విజయభాస్కరరెడ్డి ఏప్రెల్ 9తేదిలోగా ఎమ్మెల్యేగా ఎన్నికై తీరాలి. లేకుంటే పదవి దానంతట అదే పూడిపోతుంది. ఆయన ఎన్నుకున్నపాణ్యం నియోజకవర్గంలో ఏప్రెల్ 5తేది లోపల పోలింగ్ జరిపించాలని ప్రధాన కార్యదర్శి సిఫార్సు చేశారు. తనకు ఆరునెలల ఎక్స్‌టెన్షన్ ఇప్పించిన ముఖ్యమంత్రికి విధేయత ప్రకటించడానికో ఏమో, ప్రధాన కార్యదర్శి శ్రీఅరోరా కొంచెం అతిగాపోయి, ఆ లేఖలో ముఖ్యమంత్రి ఎన్నికావశ్యకతను ప్రస్తావించారు. శేషన్‌కు గట్టి పాయింట్ దొరికింది. ఒక వ్యక్తి కోసం ఎన్నికల కమీషన్ పనిచేయదు పొమ్మంటూ, సిఎస్‌ను సంజాయిషీ కోరారు. ఏప్రెల్ 14 వరకు -అంటే ఓటర్ల జాబితా సవరణ పూర్తయ్యేదాకా- ఎన్నిక పెట్టను పొమ్మన్నారు.

ఇప్పుడేంది పరిస్థితి? ప్రధాన కార్యదర్శి మాత్రం ధైర్యం చెప్పాడట- ఎట్లానో వప్పించి గడువులోగా పోలింగ్ జరిపిస్తామని; రాష్ట్ర ఎన్నికల అధికారి శ్రీ కమలనాథన్ కూడా అందుకోసం ఢిల్లీ వెళ్లివచ్చారు. సిఎంకు మాత్రం గుబులు తొలగలేదు. బంగారం వంటి కేంద్ర మంత్రిత్వం వదలి వచ్చినందుకు బాధపడుతున్నారు; పివిని శరణు జొచ్చుడానికి ఢిల్లీ విమానమెక్కారు; శేషన్ మొండి పట్టుపడితే మాత్రం మనం మరొక

7వ 6 పేజీలో

## 'భాస్కరా! ప్రళయం రానున్నది!'

ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి సోమవారం ఉదయం రెవిన్యూ మంత్రి శ్రీ రామిరెడ్డితో కలిసి గుల్బర్గాలోని ఒక మాత దర్శనానికి వెళ్లారు. ఆమె ఏదో గుహలో వుంటుందట. ముఖ్యమంత్రి ఆ గుహ బయట నిలబడి, గంట కొడుతూ వుండి పోయారట. రెండు గంటల పాటు ఆయన ఓర్పు పరీక్షించిన తర్వాత ఆమె శంభో వూదుకుంటూ బయటకు వచ్చి దర్శన భాగ్యం కల్పించింది. రావడంతోటే "భాస్కరా, ప్రళయం రానున్నది, జాగ్రత్తపడు" అని హెచ్చరించిందట" ఆ ఆందోళనతో హైదరా బాదు చేరుకున్న విజయ భాస్కర రెడ్డికి, శేషన్ శ్రీముఖం స్వాగతం చెప్పింది; ఆయన హతాశులై పోయాడు! మాత వాక్కు నిజమైంది.

## "హోం మంత్రిని మార్చాలయ్యా!"

గత నెలాఖరులో తిరుపతికి వచ్చినప్పుడు ప్రధాని పివి స్వగతంగా మాట్లాడుతూ 'ఈ హోం మంత్రితో పేచీగా వుంది. పనికి రావడం లేదు, అతడ్ని మార్చాలయ్యా' అన్నారట. ఆ సమయంలో కారులో ఇద్దరు సీనియర్ రాష్ట్ర నాయకులుండినారు. ఆ మాట ఆ ఇద్దరిలోనూ ఆశ రేపింది. మంత్రి వర్గ విస్తరణంటూ జరిగితే హోం మంత్రిత్వం తమకేనని ఎవరికి వారు వూహించుకుంటున్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో

ప్రపంచ స్థాయి
గడియారం – షాపింగ్
వచ్చేసింది నెల్లూరుకి



టైటన్ షోరూమ్
కాపువీధి – నెల్లూరు

రండి. నెల్లూరు వద్ద అంతర్జాతీయ గడియారం షాపింగు చేయండి. ఎందుకంటే నెల్లూరులో కూడా టైటన్ వారి షోరూమ్ ప్రారంభమై ప్రపంచ స్థాయిలో గడియారాల షాపింగు చేయాలనుకుంటే టైటన్ షోరూమ్‌లో అడుగు పెట్టండి.

ముగ్ధులను చేసే దీనిలోని సౌందర్యం, టైటన్ గడియారాల అద్భుత శ్రేణిలో అలంకరించబడిన షో విండోలను కనుగొనండి. సరియైన గడియారాన్ని ఎంపిక చేసుకోవటం ఇంత సులువుగా మరియు ఇంత ఆనందకరంగా ఎన్నడూ లేదు.

TITAN SHOWROOM
World Class Watch Shopping

B.R. Ads., Ph: 29851

## నెల్లూరు చుట్టుపట్ల
విలేఖకుడు

### పెంచలయ్య

సమాచార మంత్రి శ్రీ వనల పెంచలయ్య 11తేది నుంచి నెల్లూరు లోనే వున్నారు ; 17 తేది సాయంత్రం చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కుతారు.

### శంకరాచార్యులు

శృంగేరి పీఠాధిపతి, శ్రీ భారతి తీర్థ మహాస్వామి, 20తేది నెల్లూరు వస్తున్నారు; 21 తేది వరకు ఇక్కడే వుంటారు.

### రామానుజ జియ్యర్

శ్రీత్రిదండి శ్రీరామానుజ జియ్యర్ స్వామి ఫిబ్రవరి 10తేది నెల్లూరు వస్తున్నారు; గుడిపల్లిపాడులో దేవాలయం ప్రారంభోత్సవం. 11తేది కూడా నెల్లూరులోనే కార్యక్రమాలుంటాయి.

### న్యాయమూర్తి కేసు

నెల్లూరు మేజిస్ట్రేట్ శ్రీమతి యాకీ అహమ్మద్‌పై పోలీసు కేసు పెట్టిన వివాదం ఇంకా అపరిష్కృతంగానే వుంది. న్యాయవాదులు, న్యాయమూర్తులు ప్రజల సౌకర్యం దృష్ట్యా కోర్టుల బాయికాట్‌మాని, కోర్టులకు హాజరౌతూనే నిరసన కొనసాగిస్తున్నారు. పోలీసులూ తమ మొండిపట్టు వదలేదు.

### పెళ్లకూరుకు సన్మానాలు

ఎక్సైచేర్మన్ శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి వున్నట్లుండి కుబేరుడైపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అందుబాటులో వుంటే నిధులకు రెట్టింపు దబ్బు ఆయన అజమాయిషీలో వుండిప్పుడు. వందల కోట్ల నిధులు మిగిలిపోయి వున్నాయట అసంస్థలో! బ్యాంకు మేనేజర్లకు వాటిని చూస్తే పళ్లు పులిసి పోతున్నాయి. ఆయన కరుణా కటాక్ష వీక్షణాల కోసం పోటీలు పడి సన్మానాలు పెట్టేస్తున్నారు. ఈ వారంలో ఆంధ్రబ్యాంకు, స్టేట్‌బ్యాంకులు ఆయన్ను సన్మానించాయి. అయితే వచ్చిన చిక్కల్లా ఎక్కడంటే, పెళ్లకూరు దగ్గర ఈ పప్పులేవీ వుడకడంలేదు- డిపాజిట్లు రాలడం లేదు; బ్యాంకులకు శ్రమ మాత్రమే మిగుల్తున్నది పాపం!

### అధికార వర్గం

నెల్లూరు డి.వి.ఆర్.ఓ. శ్రీ ఎం. రామమూర్తి అసిస్టెంటు డైరెక్టరు ప్రమోషన్‌తో విశాఖపట్నం బదలీ అయ్యారు. శ్రీరామమూర్తి ఉద్యోగ విధులను సక్రమంగా, సమర్థంగా అనుసరించిన అధికారి. నీతి నిజాయితీలు కలవారు. లేకుంటే ఏనాడో ప్రమోషన్లు పొంది వుండేవారు. పరిపాలనా చట్రంలో ఇరుక్కపోయారు గాని, చేయి తిరిగిన రచయిత. ఒక మెట్టు పైకి పోయిన రామమూర్తికి మా అభినందనలు.

### కట్టల్లో నోట్లు తగ్గుతాయా?

నెల్లూరులోని కొన్ని బ్యాంకుల్లో ఇచ్చే కరెన్సీ కట్టల్లో నోట్లు తగ్గుతున్నాయనే మాట ఒకటి వినబడుతున్నది. బ్యాంకులకు అటువంటి చెడ్డపేరు రాకూడదు.

### నాటిక పోటీలు

చెన్నపురి ఆంధ్ర మహాసభ (డి.పి. హాల్ కాంపౌండ్, మద్రాసు - 600 003) తన ప్లాటినం జూబిలి మహోత్సవాల సందర్భంలో మార్చిలో ఏకాంక నాటిక పోటీలు నిర్వహిస్తున్నారు. నాటిక గత ఐదేళ్ళ కాలంలో రచింప బడినదై వుండాలి; ప్రదర్శన కాలం 45 నిముషాలు. విజేతలకు మహాసభ గౌరవ పురస్కారాలకు తోడు, శ్రీ ని. సత్యనారాయణ గారి రోలింగ్ ట్రోఫి కూడా ఇవ్వబడుతుందట. మంచి తెలుగు నాటికలు ప్రదర్శించి వుత్సవాలను జయాప్రదం చేయవలసిందిగా గౌరవ కార్యదర్శులు శ్రీమతి ఎ. కమలాదేవి, శ్రీ వి. గోపాలకృష్ణ గారలు కోరుతున్నారు. వివరాలు పై అడ్రసుకు వ్రాసి తెలిసి కోవచ్చు.

### పత్తి వారి హై స్కూలు

నవాబుపేట, పత్తివారి హై స్కూలు భవన వరండా కాలమ్స్ పరమ అధ్వాన్నంగా తయారవుతున్నాయని, ఎవరికి చెప్పుకున్నా దిక్కే లేదని, పైగా కాంట్రాక్టరు పక్షంగా ఒక రాజకీయ వాది అధికార్ల మీద ఒత్తిడి తెస్తున్నాడని, ఆ హై స్కూలు స్థాపనాది, భవన నిర్మాణం వరకు నిరంతరం కృషి చేస్తున్న సేవా జీవియైన మాజీ మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గంథవరపు సీతురామిరెడ్డి లబోదిబో మంటున్నాడు.

కలెక్టరు గారూ – మీరు వెంటనే ఆ నిర్మాణాన్ని ఒకసారి చూడండి.

### సింహపురి ప్రజా వైద్యశాల

వేదాయపాళెం గత ఏ అమృత ఘడియల్లో, ఏ అమృత హృదయుని చేతితో ఎత్త బడిందో గాని, అది చిరస్థాయిగా నిల్చిపోయింది. పాత వేదాయపాళెం పోయింది; కొత్తగా శరవేగంతో పరుగు పరుగున అభివృద్ధి చెందుతున్న నెల్లూరు టవున్ దక్షిణ ప్రదేశానికి వేదాయపాళెం అని పేరు బడి పోయింది. టవున్‌లో ప్రస్తుతం పరిశుద్ధమైన గాలి, వెలుతురు కలిగి, పొల్యూషన్‌కు దూరంగా వున్న ఆరోగ్యకరమైన ప్రాంతం ఇది.

ఆ వేదాయపాళెం సెంటరులో, ట్రంకురోడ్డు ప్రక్కన సింహపురి ప్రజా వైద్యశాల పేరుతో, 20 పడకలు తదితర ఆధునిక వైద్య సౌకర్యాలతో డాక్టర్ జి. దయాకర్ రావు ఒక ఆస్పత్రిని 9 తేది ప్రారంభించారు. ఇందులో, మంచి అనుభవం గల డాక్టర్ ఎ. విజయలక్ష్మి కూడా పనిచేస్తుంది.

డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి ఆస్పత్రి అధిపతి డాక్టర్ జి. శేషారెడ్డి ఆస్పత్రి, నర్సింగ్ హోంలను ప్రారంభించగా, ఆయన సతీమణి డాక్టర్ వింధ్యావళి సర్జరి, గైనకాలజీ బ్లాకులకు ప్రవేశోత్సవం జరిపింది. డాక్టర్ దయాకర రావు రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో అనుభవం పొంది వచ్చిన వారు.

ఆ ప్రాంతానికి, ముఖ్యంగా గ్రామ్యులకు సౌకర్యం ఈ ఆస్పత్రి.

### ఉచిత పోలియో వైద్యం

నెల్లూరు అపోలో ఆస్పత్రిలో 17,18 తేదులలో ఉచిత పోలియో శస్త్ర చికిత్సాశిబిరం నిర్వహిస్తున్నారు; 100 మందికి ఆపరేషన్లు చేయడానికి

కారవ 6 పేజీలో


## బహిరంగవేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించని పద్దులు

లక్ష్మి వెంకటేశ్వర పాన్ బ్రోకర్స్, పి.బి.యల్.నెం. 207, 118నిమ్మకాయల వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 9.5.91 నుండి 20.11.91తేది వరకు గల విడిపించని పద్దులు సేలు కాటలాగులో వివరించిన ప్రకారం 20.1.93 తేదిన కాకుండా 21.1.93తేది వుదయం 10 గంటల నుండి 118,నిమ్మకాయల వీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

కె.వి. రామకృష్ణరావు

ప్రభుత్వము నియమించిన వేలముదారు

11/268, సంతపేట, నెల్లూరు



# ఉత్తరక్రియలు....



దేవళ్ళ రామరెడ్డి గారు

మోడేగుంట

జననం : 1.6.1918 మరణం : 6.1.1993

...మా ఇంటి పెద్ద – మా అభివృద్ధి కారకుడు

## శ్రీ దేవళ్ళ రామరెడ్డి గారు

6.1.1993 తేది బుధవారం స్వర్గస్తులైనారు

వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**వారి ఉత్తరక్రియలు**

| | | |
|---|---|---|
| 18.1.1993 తేది | సోమవారం | - నిలుపు |
| 19.1.1993 తేది | మంగళవారం | - పందిరి |
| 20.1.1993 తేది | బుధవారం | - ఎత్తురేవు |

మోడేగుంట గ్రామంలో మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.

తల్లి: **తులశమ్మ** భార్య: **శ్రీ లక్ష్మమ్మ**

| | |
|---|---|
| కుమారులు - కోడళ్లు | దశరధరామిరెడ్డి - రాజేశ్వరమ్మ, నందగోపాల్ రెడ్డి – ఇందిరమ్మ |
| కుమార్తెలు – అల్లుళ్లు | సుదర్శనమ్మ – కోదండరామరెడ్డి, శకుంతలమ్మ – చంద్రహాస రెడ్డి, శాంతమ్మ – శ్రీనివాసులు రెడ్డి, సరోజనమ్మ – రాధాకృష్ణారెడ్డి |
| తమ్ముళ్లు | రామచంద్రారెడ్డి, సుందర రామిరెడ్డి, శేషురెడ్డి, సుబ్బారెడ్డి |
| చెల్లెళ్లు | జానకమ్మ, శ్రీ దేవమ్మ, యశోదమ్మ, పుష్పవేణమ్మ,సుజాతమ్మ, సుగుణమ్మ |
| మనుమలు | విజయ్, హేమంత్, సుకుమార్, వినోద్, హరి, రాజేష్, స్వరూప్ |
| మనుమరాండ్రు | మైథిలి, అరుణ, సుమన, వాణి, తనూజ, వినూజ, స్వాతి, చైతన్య, లావణ్య |

Regd. No. H.N.L. 16

# అశ్రుతర్పణం

మా ఇంటి పెద్ద, మా అందరి హృదయాలలో

పదిలమైన స్థానం పొందిన ప్రేమ మూర్తి



## ఇసనాక పాపిరెడ్డి గారు

(ఈపూరు వెంకన్నపాళెం)

1993 జనవరి 10 తేది మమ్ములను శోకతప్తులను చేసి స్వర్గస్తులైనారు.

ఆ అమృత హృదయుడి పవిత్రాత్మకు భగవంతుడు చిరశాంతి ప్రసాదించాలని ప్రార్థిస్తూ,

అశ్రుతర్పణమర్పిస్తున్నాము.

- కుటుంబసభ్యులు

**ఉత్తరక్రియలు**

20.1.1993 తేది బుధవారం రాత్రి

*శిలా ప్రతిష్ఠ*

21.1.1993 తేది గురువారం

*సపిండీకరణం*

నెల్లూరు రామమూర్తి నగర్‌లో జరుగుతాయి. కాన

తెలియజేయడమైనది!

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zamin Ryot Press, Nellore OFFSET Printing at Nayagara Books (Pvt) Ltd.